ఈనాడు
తూర్పుగోదావరి
బుధవారం 18 జులై 2018 16 పేజీలు



ఒప్పందం కుదుర్చుకుంటున్న జేఎన్‌టీయూకే, టెట్రాసాఫ్ట్ కంపెనీ ప్రతినిధులు

## టెట్రాసాఫ్ట్‌తో జేఎన్‌టీయూకే ఒప్పందం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు అమెరికాకు చెందిన టెట్రాసాఫ్ట్ కంపెనీతో జేఎన్‌టీయూకే మంగళవారం వర్సిటీలో ఒప్పందం కుదుర్చుకుంది. ఇన్‌ఛార్జి ఉప కులపతి ప్రొ. ఎస్. కృష్ణారావు, టెట్రాసాఫ్ట్ కంపెనీ సీఈవో సూర్య తమ్మిరాజు, రిజిస్ట్రార్ ప్రొ వీవీ సుబ్బారావు, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జేవీఆర్ మూర్తి ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా టెట్రాసాఫ్ట్ సీఈవో తమ్మిరాజు మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు, పరిశ్రమలకు ఉన్న అంతరాన్ని చెరిపేసి, విద్యార్థులకు పటిష్ఠమైన విషయ జ్ఞానాన్ని అందిస్తామన్నారు. జేఎన్‌టీయూకే ఇన్‌ఛార్జి ఉప కులపతి కృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నైపుణ్యాల కొరతను ఎదుర్కొనేందుకు ఈ ఒప్పందం దోహదపడతుందన్నారు.